అమ్మాయిలంతా గుంపులు గుంపులుగా మాట్లాడుకుంటూ ఉంటే చూడడానికి రంగు రంగుల సీతాకోక చిలకల్లాగా ఉన్నారు. యవ్వనపు ఆకర్ష ణలో ... తుళ్ళింతలతో ... అంతా హడా వుడిగా ఉంది. అబ్బాయిలు కూడా మేము దేనికీ తీసిపోమన్నట్టుగా ... ఎంతో కలివిడిగా ... అమ్మాయిలను ఆకర్షించా లనే తపనతో అటూ ఇటూ తిరుగుతూ ఉన్నారు. అంతా ... సంతోషం... గలగల నవ్వులు... కేరింతలు ... ఏదో తెలియని ఉద్వేగం...

అదియూనివర్సిటీలోని ఠాగూర్ ఆడి టోరియం ! ఆ సందడికి కారణం... వెలం టైన్స్ డే... లవర్స్ డే... !! యువ హృద యాలకు రెక్కలొచ్చి విహరిస్తున్నట్టుగా ఉంది !!!



# ప్రేమంటే ఏమిటి?

లంకపల్లి సంపత్ కుమార్

మౌనంగా గమనిస్తున్నాను —ప్రతి విష యాన్ని. నాకు కూడా ఈ ప్రోగ్రామ్ ఇలా అందంగా తయారవుతుందని తెలియదు. హాలులో సీట్లన్నీ నిండిపోయాయి. బయట చాలా మంది నిలుచునే ఉన్నారు. కొన్ని జంటలు దూరంగా... గార్డెన్‌లో ఏదో చర్చించుకుంటూ... ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకుంటూ ఉన్నారు.

నేను ఆమెనే గమనిస్తూ ఉన్నాను. అందరిలో ప్రత్యేకంగా ఒక దేవకన్యలా వెలిగిపోతూ ఉంది. లేత నీలి రంగు కాటన్ చీరలో... గాలికి ఎగురుతున్న కురుల్ని అందంగా బంధించి 'ముడి' వేసి, దానిలో హార్ట్ షేపు డిజైన్‌తో వున్న క్లిప్ ! కురుల మధ్యగా, అందంగా గ్రుచ్చబడ్డ ఒక చిన్న రోజ్ ! చూపరులను యిట్టే ఆకట్టుకోగల అందం...

ఆమె... పూజ !... యూనివర్సిటీలో ఎం. ఏ. ఫైనల్ ఇయర్ నాఫాకల్టీలోనే చదువుతోంది. గుడ్ గర్ల్... స్టేజీని అందంగా అలంకరించారు. రంగుల్లో గీసిన ఇంద్రధనస్సు వంగి ఉంది. ఆకాశంలో మేఘాల్లా ఎగురుతూ... జంటలు జంటలుగా ... థర్మాకోల్‌తో కత్తిరించబడిన హృదయాకృతులు అక్కడక్కడా అతికించారు. బ్యాక్ గ్రౌండ్‌లో పెద్ద హృదయాకృతిని సంధిస్తూ ... ప్రేమబాణం... !!!

'చీఫ్ గెస్ట్ లొస్తున్నారు....' అరిచారెవరో... కార్లు వస్తున్న శబ్దం విని !... అంతా హడావుడే... వైస్ ఛాన్సలరు... ఓ ప్రముఖ కవి నీ స్టేజీ పైకి పిలిచి, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. పూజ... ఎందుకు ఇంత కష్టపడుతుందో తెలియదు... నేను ఈ ఫాక ల్టీలో కేవలం అసోసియేట్ లెక్చరర్‌ను... ఇంకా... నా రీసెర్చి మిగిలి ఉంది. ఏదో మా ప్రొఫెసర్ గారి ప్రేమ వల్ల ... టెంపరరీగా ఈ ఉద్యోగం. కానీ... నాకు మనోక్షోభను కలిగించింది. ... అమాయకంగా అన్ని ఏర్పాట్లు చేసుకుని పోతున్న ... పూజ !... ఎందుకో... నేనంటే... మొదట్నుంచీ ఆమెకు సదభి ప్రాయం లేదు. నేను తీసుకునే క్లాసులో ఎప్పుడూ నాతో పోట్లాట... నీకేం రాదని... చెప్పడం... కేవలం హాస్టల్ మెస్ కోసం చదువుకున్నావ్ సుమీ... అనే... అతి తేలికైన భావం ... ! ఎందుకో ఆమె విసుర్లు... నాకు వినిపించినా... బాధ పడకుండా ... చాలా తేలిగ్గా తీసుకున్నాను. ఎందుకంటే ... నాకు ఉద్యో గం ముఖ్యం... నేను తలచుకుంటే ఏమైనా చేయగ లుగుతాను... లేదా... ఎలాంటి గుణపాఠమైనా నేర్పించగలను... బట్... నేను ఈ అమ్మాయి విష యంలో జాలి చేతనో లేక మరో దానిచేతనో ... ఆ బాధ నాలోనే అణుచుకుంటున్నాను.

"ఫ్రెండ్స్... మీ అందరికీ ... మరో వూరు... ప్రేమ పూర్వక అహ్వానం... !" శ్రావ్యంగా వినిపించింది. పూజ గొంతు... "ఇదీ... యూనివర్సిటీ చరిత్రలోనే ముఖ్యమైన రోజు. ... ఈ ఘనత అంతా... మా స్టూడెంట్సదే...!"

అంటే ... చప్పట్లు... ఈలలు... స్టూడెంట్స అంతా... చాలా టెన్షన్‌గా ఉన్నారు. అమ్మాయిలు నిర్వహిస్తున్న 'లవర్స డే' ... అంటే ఎందుకుండదు ఇంట్రెస్ట్... ?

వైస్ ఛాన్సలర్... కవిగారు కూడా చాలా సంభ్ర మంగా చూస్తున్నారు.

క్రీస్తు శకం రెండవ శతాబ్దంలో క్లాడియస్ అనే రోమన్ చక్రవర్తి —పెళ్ళిళ్ళు చేసుకునే సైనికులు యుద్ధానికి పనికిరారు అని గాఢంగా విశ్వసించారు. ఎందుకంటే... పెళ్ళయిన సైనికుల మనస్సంతా ఇంట్లో ఉన్న తమ భార్యలపైనే ఉంటుంది. ఇక యుద్ధం ఏం చేస్తారు ? అనుకుని... అసలు సైనికులు పెళ్ళిళ్ళు చేసుకోరాదని ఆజ్ఞాపించారు. కానీ ... సేంట్ వలెంటైన్ మాత్రం చక్రవర్తికి ఎదురు తిరిగి అప్పటికే ప్రేమలో ఉన్న వారిని కలిపి,. పెళ్ళిళ్ళు చేశాడు. అందుకు ఫలితంగా వెలంటైన్‌ను రాళ్ళతో కొట్టి ... తల నరికివేశారు... ఆ ప్రేమ రథ సారధి జ్ఞాపికమే ఈ వెలంటైన్స్ డే..." అందరూ చప్పట్లు కొట్టారు భావోద్రేకంతో.

"అప్పట్నుంచీ... వెలంటైన్స్‌డేగా ప్రేమికులు తమ ప్రేమను తెలుపుకునే రోజు ... ఈ లవర్స డే !" ఈలలు... అరుపులు ... స్టూడెంట్స్‌లో ఉత్సాహం... !

"సరే ... ప్రేమ అనేది మధురమైన భావన ! చాలా పవిత్రమైనది !! ఒకరు, మరెవరినైనా... ఎందుకు ఇష్టపడతారో తెలియదు. అదీ లవ్‌ఎట్ ఫస్ట్ సైట్ అవొచ్చు.... లేదా... గ్రాడ్యుయల్‌గా ఇంటిమ సీతో 'లవ్' కలగొచ్చు... ఎలాగైతేనేమి ... ప్రేమను వ్యక్తం చేయాలి. ప్రేమను దాచుకోకూడదు... ప్రేమి కులు తమ ప్రేమను బహిరంగంగా ప్రకటించుకునే అవకాశం కావాలి... " ఆవేశంగా మారిపోయింది. పూజ గొంతు... అంతే... అరుపులు... ఈలలు... చప్పుళ్ళు... పూజను మెచ్చుకోలుగా చూశారు వైస్ చాన్సలర్....

"మా అమ్మాయిలకు ... ఈ సందర్భంగా ... ఫ్లాష్ లాంటి ఆలోచన వచ్చింది. ఎవరు ఎవర్ని ప్రేమిం చినా... ధైర్యంగా చెప్పగలిగే అవకాశం ఇవ్వాలని ! అందుకని ... ఆడిటోరియం ఎంట్రెన్స్‌లోనే... రెండు పెద్ద బాక్స్‌లు పెట్టారు. ఒకటి అమ్మాయిలకు... మరొకటి, అబ్బాయిలకు ..." అని ఆగి... అందరినీ ఓసారి పరిశీలించింది. ఆమె ఏమి చెపుతుందా అని ఊపిరి బిగబట్టి చూస్తున్నారు స్టూడెంట్స్.

"బయట మా అమ్మాయిలు... వెలంటైన్ కార్డ్స్ అమ్ముతుంటారు. మీటింగ్ ఇలా కొనసాగుతూనే ఉంటుంది. ఈ మధ్యలో అమ్మాయిలైనా ... అబ్బా యిలైనా ... తమ ప్రేమను వ్యక్తం చేస్తూ... వెలంటైన్ డే కార్డులను తమ ప్రేమికుల పేర్లతో బాక్సులో వేయొచ్చు. అవన్నీ చివరగా ఇక్కడే... అమ్మాయి లకు... అబ్బాయిలకు పంచబడతాయి ! అయితే... ఒక్క కండిషన్ ! ఎదుటి వారు మీ ప్రేమను అంగీక రించవచ్చు. ... లేదా నిరాకరించవచ్చు... బట్... టేకిట్ ఈజీ.... ఇక మన గెస్ట్‌లు మాట్లాడుతూ ఉంటే ... లవర్స తమ పనుల్లో ... ఐ మీన్... కార్డులు

బాక్స్‌లో వెయ్యొచ్చు..."

చప్పట్లతో హాలు మారుమ్రోగిపోయింది. అంతే... అబ్బాయిలు ... అమ్మాయిలూ... గుంపులు గుంపులుగా బయటకు వచ్చేశారు. అప్పటి కప్పుడే ఏర్పాటు చేసిన గ్రీటింగ్స్ కార్డ్స్ షాపును చుట్టేశారు. ఇంతలో అతిథుల ఉపన్యాసాలు ప్రారంభమయ్యాయి.

వైస్ ఛాన్స్‌లర్ మాత్రం ఇలా లవర్స్ డే జరగడం ఎనిమిదో వింత అన్నారు. తమ యవ్వన రోజుల్ని గుర్తుకు తెచ్చుకున్నారు. కవి గారు భావావేశంతో ఊగిపోయారు. మాటి మాటికీ స్టూడెంట్స్ చప్పట్లు ... అంతా ఎమోషనల్‌గా ఉంది సిట్యుయేషన్ ! ప్రొఫెసర్లు ... మరి కొందరు లెక్చరర్లు మాట్లాడారు. వారితో పాటు చెలరేగిపోయిన అమ్మాయిలు, అబ్బాయిలు కూడా ప్రేమ జీవించాలి. ప్రతి వారికీ ప్రేమించే హృదయం ఉండాలన్నారు. ఇంతలో అప్పటికే నిండిపోయిన పెద్ద పెట్టెలను తెచ్చి కార్డులను రాసులుగా పోశారు. సురభికార్యక్రమం ఉత్తరాల లాగా అన్ని రంగుల్లో మిళితమైన కవర్లు ... అప్పటికే పది మంది చేరిపోయి పేరు పేరునా ... విడివిడిగా పెట్టారు కవర్లన్నీ. అమ్మాయిలకు వచ్చిన కవర్లే ఎక్కువ... అప్పటికప్పుడే అయిదు వేల కార్డులు అమ్ముడుపోవడం పెద్ద థ్రిల్ ! వచ్చిన వలెంటైన్ కార్డులను పేరు పేరునా స్టేజీ పైకి పిలిచి వైస్ ఛాన్సలర్ గారిచే అందించారు. ఎక్కువ కార్డులు చాలా మంది అమ్మాయిలకే వచ్చాయి. అందులో అందరితో స్నేహంగా ఉండే పూజ విషయం చెప్పక్కర్లేదు. ఏవో కల్చరల్ ప్రోగ్రామ్స్ అవుతున్నాయి. గబగబా తనకొచ్చిన కవర్లన్నీ తీసుకుని ... నా దగ్గరకొచ్చేసింది... "సార్... చూశారుగా ! మీరూ చూస్తుండండి... అని... వెళ్ళిపోయింది పూజ... నేనేమి చెప్పలేకపోయాను. నిరాసక్తిగా ఆ కవర్స్‌ను విప్పి, లోనున్న కార్డులు గమనించసాగాను. కొన్ని అందంగా మరీ అందంగా ఉన్నాయి. దాదాపు నలభైపైనే ఉన్నాయి. కొన్ని కార్డులకు సెంట్ కూడా పూశారు గుబాళిస్తున్నాయి. ఎంతైనా ... పూజ... ఈజ్ లవ్డ్ బై మెనీ..." అనుకున్నాను.

"ఇప్పుడు మీ ముందు ... వినయ్ సార్ .... మాట్లాడతారు... వినయ్ సార్ ... !" అంటూ వినిపించేసరికల్లా ఉలిక్కిపడ్డాను. చిలిపిగా చూస్తూ నిలుచుంది. పూజ... ఎంత గొప్ప పని చేశానో చూశావా ?... అన్నట్టు రెండు మూడు సార్లు మళ్ళీ పిలిచారు. తప్పదన్నట్టు స్టేజీ ఎక్కాను. ఎందుకంటే ... మా వైస్ ఛాన్స్‌లర్ అక్కడే ఉన్నారింకా.

"ఫ్రెండ్స్... మీ అందరితో ఇలా సంతోషాన్ని పంచుకోవడం హేపీగా ఉంది" అని చెప్పగానే హాల్లో పెద్దగా కరతాళధ్వనులు.

"ప్రేమ అనేది తెలియకుండా జీవించేకన్నా ప్రేమించి విఫలం పొందడంలోనే ఉంది థ్రిల్ అన్నారెవరో. ప్రేమించడం ... ప్రేమించబడడం ... రియల్లీ సూపర్బ్ ఎక్స్‌పీరియన్స్... ప్రతి జీవితంలో ఏదో ఒక సందర్భంలో సాగిపోయే మధురమైన జ్ఞాపకాలు ప్రేమ. కానీ... మన ప్రేమలో ఎంత నిజాయితీ ఉందో... నాకు తెలియదు .చూశారుగా... దాదాపు ఐదారు వేల వెలంటెన్స్ కార్డుల ద్వారా ప్రేమ సందేశాలు తమ ప్రియులకు తెలిసిపోయాయి. గుడ్... అందులో ... ఎన్ని డిజైన్స్ ప్రేమలో...కాలమే నిర్ణయించాలి ఎన్ని ప్రేమలు, పెళ్ళి వరకు దారితీస్తాయి. బహుశా ... ఏ ఒక్కటో రెండో... ఇన్ని ఏళ్ళ యూనివర్సిటీ చరిత్రలో... ఎన్ని ప్రేమ పెళ్ళిళ్ళు జరిగి ఉంటాయి ? అందరినీ గమనించాను. స్టూడెంట్స్‌లో కలవరం... ఏదో మత్తు దిగిపోతున్న ఫీలింగ్... పూజ వైపు చూశాను. ఆమె ముఖం మాత్రం వెలిగిపోతున్నది.

"నేను మీ ఆనందాన్ని పాడుచేయడం నాకు ఇష్టం లేదు. కానీ... ప్రేమలోని పవిత్రతను... నిజా




యితీని అర్థం చేసుకోమనే చెపుతున్నాను. ప్రేమభావాన్ని దాచుకోనవసరం లేదు... ధైర్యంగా చెప్పవచ్చు... అంతకు ముందు ... మన ప్రేమలో ఎంత సిన్సియారిటీ ఉందో గమనించాలి.... ఎదుటి వారి అందం... డబ్బు... హోదా... లేక శరీరాకర్షణ... ఇవ్వేనా కావలసింది ?... మరింకేమైనా ఉన్నాయా ?... ఇద్దరు ప్రేమికులు తమ బలహీనతల్ని అర్థం చేసుకుని ఎప్పటికీ కలిసి జీవించాలనే మధురమైన భావన జీవితాంతం కలిగి ఉండాలి. ప్రేమ కేవలం వెన్నెల రేయి మాత్రంగానే మిగిలిపోతే... జీవితంలో తర్వాత మిగిలేది చీకటి మాత్రమే. సో... ఫ్రెండ్స్... మీ లైఫ్ పార్టనర్లనీ జాగ్రత్తగా ఎన్నుకోండి... అందరికీ ... ఈ యూనివర్సిటీలోనే ఉంటారని కాదు... ఇక్కడ చదివినన్ని రోజులు లైలా మజ్నూల్లాగా తిరిగిన ఎన్నెన్నో జంటలు... చదువులు అయిపోయాక ... విడిపోయి తమ తల్లిదండ్రుల ఇష్టంతో పెళ్ళిళ్ళు చేసుకున్నారు. చేసుకుంటారు కూడా... అంటే... మనందరి దృష్టిలో ప్రేమంటే కేవలం ... ఓ ఫన్... అంతేనా ?... కేవలం ప్రేమని వాలంటైన్ డే కార్డులతోనే తూయడం ... ఆనవాయితీగా అనుకోరనుకుంటాను... ప్రేమంటే ... చల్లని పిల్ల తెమ్మెర హృదయాన్ని బలంగా తాకడం గుబాళించే మల్లెపూల పరిమళం... విరబూసే ... గులాబీ అందం... మబ్బు చాటు నుంచి ప్రసరించే వెన్నెల కిరణం... ! మీ ప్రేమ జయప్రదం కావాలనే కోరుకుంటూ... రెండు చేతులు జోడించాను సెలవు తీసుకుంటూ... అంతవరకూ ఏదో ట్రాక్‌లో ఉన్న వాళ్ళంతా ... ఒక్కసారిగా బయటపడి పెద్దగా చప్పట్లు ... ఏదో మంచి చెప్పగలిగాననే తృప్తి మిగిలింది నాకు.

"సార్... మీ కొరకే వెతుకుతున్నాం..." అంటూ పరిగెత్తుకొచ్చారు కొంత మంది స్టూడెంట్స్... అప్పుడే యూనివర్సిటీ లైబ్రరీ మెట్లు దిగుతున్న నన్ను చూసి.

"ఏమైంది... ?" అన్నాను గాబరాగా.

"సార్... పూజను మన స్టూడెంట్స్‌లో కొంత మంది అల్లరి చేసేసరికల్లా అక్కడ పెద్ద గొడవైంది... భాస్కర్ అన్నారు వగరుస్తూ.

"ఎందుకు ?..."

లేడీస్ హాస్టల్‌కు వెళుతున్న పూజను రోడ్డు మీదే నిలదీసి ప్రేమ గురించి అంత బాగా సపోర్ట్ చేశావ్‌గా... మాలో ఎవరినైనా ప్రేమించు... అని కొంత మంది అల్లరి చేయడంతో... కోపంతో... యూ... ఫూల్స్ ... అని పూజ తిట్టడంతో... మమ్మల్ని తిడతావా... అని ఆమె చేయి పట్టుకోబోయాడట ఒకడు. అంతే... కోపంతో వాడి చెంపలు రెండూ వాయించేసింది.... వాళ్లంతా ఒక్కసారిగా పూజ మీదకు ఎగబడేసరికి వేరే బ్యాచ్ స్టూడెంట్స్ చూసి, కల్పించుకోవడంతో గొడవ గొడవగా ఉంది. పూజకు దెబ్బలు తగలడంతో ... హాస్పిటల్‌కు తీసుకెళ్ళార్ట..." అన్నారు స్టూడెంట్స్.

"అలాగా ..." అంటూ ... "పద ... హాస్పిటల్‌కు వెళ్దాం..." అని పరుగుదీశాం.

తలకు పెద్ద కట్టుతో మిగతా అమ్మాయిలూ... అబ్బాయిలతో బయటకు వస్తోంది పూజ... నన్ను చూసేసరికల్లా అందరూ ఆగిపోయారు. సార్... వైస్ చాన్స్‌లర్‌కు కంప్లైంట్ చేద్దాం... ఆ వెధవల్ని వదలొద్దు..." అని ఒకరంటే... మరొకరు "పోలీస్ కంప్లైంట్ ఇద్దాం..." అన్నారు.

"ఏం చేద్దాం...?" అన్నట్టుగా చూశాను పూజ వైపు. 'మీ ఇష్టం...' అన్నట్టుగా చూసింది. "ఫ్రెండ్స్ ... ప్రేమ అనేది పర్సనల్ విషయం... అది నిప్పుతో సమానం. ఆడుకోవాలనుకుంటే మనల్నే కాల్చుతుంది. ఆ నిప్పుల సెగలో వేడి కాగాలి కాని ... యువతలోని ఉద్రేకాన్ని మనం రెచ్చగొట్టగూడదు... ఆ స్టూడెంట్స్ ఎవరో కనుక్కోండి.... పిలిపించి మాట్లాడుదాం... మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా వార్నింగ్ ఇద్దాం...' అన్నాను.

'అవును...' అన్నారు కొందరు.

'సార్... నన్ను క్షమించండి. మిమ్మల్ని 'టీజ్ చేయడానికి ఏదో చేయబోతే... మరొకటైంది. నిజానికి ...' ఆగిపోయింది. నా ప్రక్కనే నడుస్తూ... పూజ...

మిగతా పిల్లలు మా వెనకాలే నడుస్తున్నారు.... పూజను నేను శాంతపరుస్తున్నానుకుంటున్నారు.

"నా మనసులోని మాట చెప్పమంటారా ... " అంది పూజ మెల్లిగా.

"అవసరం లేదు... కొన్ని పెదవిదాటకున్నా... కళ్ళల్లో ప్రతిబింబిస్తాయి. కానీ... ఎప్పుడూ ప్రేమతో ఆడుకోకు... ఇతరుల బలహీనతల్ని రెచ్చగొట్టకు...' అన్నాను దృఢంగా.

"అయితే ఓ కండిషన్... నా ప్రపోజల్ నచ్చిందని చెప్పండి..." అంది పూజ నా వైపు ఆర్తిగా చూస్తూ.

●